క్లుప్తంగా

'బయో వేస్టు' తొలగింపు



ఆస్పత్రి ఆవరణలో బయో వేస్టును తొలగించిన దృశ్యం

సాక్షి ఎఫెక్ట్..

గుంతకల్లుటౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఆవరణలో ఆరు బయట పడేసిన బయో మెడికల్ వేస్టును ఆస్పత్రి అధికారులు తీసివేయించారు. ఈ నెల 11న 'ప్రమాదకరంగా బయో వేస్టు' అనే శీర్షికతో సాక్షి దినపత్రిక ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. ఈ నెల 13న డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్‌రవికుమార్ ఆస్పత్రిని తనిఖీ చేశారు. ఆస్పత్రి ఆవరణలో ప్రజలు తిరిగే చోట కుప్పలు తెప్పలుగా పడేసిన బయో వేస్టును వెంటనే తీసి వేయించాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అజేంద్రరావుకు సూచించారు. బయో మెడికల్ వేస్టు నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ఆస్పత్రి శానిటరీ సిబ్బంది చేత బయో వేస్టు తొలగించారు. దీంతో రోగులు, వారి బంధువులు సాక్షికి కృతజ్ఞతలు తెలిపారు.

గోశాల నిర్మాణానికి మార్కింగ్

గుంతకల్లు రూరల్: కసాపురంలోని నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం దగ్గరలో రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న గోశాలకు శనివారం దేవదాయశాఖ స్థపతి సుబ్రమణ్యం మార్కింగ్ వేశారు. గోశాల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలోనివట్టినాగుల పల్లికి చెందిన దాత పరమేశ్వర సింగ్ ముందుకు వచ్చిన విషయం విదితమే. ఈ క్రమంలో శనివారం ఆలయ సమీపంలోని 183 సర్వే నెంబర్‌లో 150 అడుగుల విస్తీర్ణంలో గోశాల నిర్మించేందుక మార్కింగ్ పనులు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ కే.వాణి, ఏఈవో వెంకటేశ్వర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో నూతనోత్సాహం

• అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకం



గుత్తి రూరల్: గుత్తి మండల వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల మండల అధ్యక్షులను నియమించారు. వైఎస్సార్‌సీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కమిటీలను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం ప్రకటన విడుదల చేసింది.

• బీసీ సెల్ కమిటీ మండల అధ్యక్షుడిగా బిందే సురేష్, ఉపాధ్యక్షులుగా పెద్దలాలెప్ప, ఇబ్రహీం, ప్రధాన కార్యదర్శులుగా వెంకటేష్, రామచంద్ర, రమేష్, కార్యదర్శిగా రవిని నియమించారు.

• బూత్ కమిటీ మండల అధ్యక్షుడిగా తిమ్మారెడ్డి, సాయి నిరీక్షణ్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఆవుల గురుహేమంత్‌రెడ్డి, యంపలాకు గోపాల్, ప్రధాన కార్యదర్శులుగా నంద్యాల ఈశ్వరయ్య, జే.రంగనాయకులు, షేక్ మస్తాన్‌వలి నియమితులయ్యారు.

• క్రిష్టియన్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా బాలయ్య బావబ్బాస్, ఉపాధ్యక్షులుగా చురపాగ గ్రేస్‌ఎస్తర్, ఎస్.అబ్రహం, ప్రధాన కార్యదర్శులుగా కె.సత్యప్రియాంక, వై.సంతోష్‌బాబు, బి.గ్లాడ్‌స్టోన్‌ను నియమించారు.

• కల్చరల్ వింగ్ మండల అధ్యక్షుడిగా ఎన్.తిమ్మప్ప, ఉపాధ్యక్షులుగా ఎన్.తిరుమలేసు, ఎన్.కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శులుగా ఎన్.నాగేంద్ర, జే.హనుమంతురెడ్డి, విశ్వనాథ్ నియమితులయ్యారు.

• దివ్యాంగుల విభాగం మండలాధ్యక్షుడిగా గుర్రాల రామాంజనేయులు, ఉపాధ్యక్షులుగా ఎస్.రంగనాయకులు, జి.విజయభాస్కర్, ప్రధాన కార్యదర్శులుగా ఎన్.సూరి,సుధాకర్, రంగయ్యను నియమించారు.

• గ్రీవెన్స్ సెల్ మండల అధ్యక్షుడిగా జోగి రవీంద్ర, ఉపాధ్యక్షులుగా ఎస్.తిరుమలప్ప, పి.రామతులసి, జనరల్ కార్యదర్శులుగా గద్దల మహేష్, నగదాని సురేంద్ర, సి.మంజునాథ్, కార్యదర్శులుగా సింగపు వేణుగోపాల్, సి.విజయకుమార్‌ను నియమించారు.

• ఇంటలెక్చువల్ ఫోరం మండల అధ్యక్షుడిగా మాచినేని రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షులుగా పి.చంద్రశేఖర్, నగరూరు తిమ్మప్ప, ప్రధాన కార్యదర్శులుగా చనివేణి రాజ్‌కుమార్, పాలుబొయిన వెంకటేష్, బోయ సుధాకర్ నియమితులయ్యారు.

• ఐటీ వింగ్ మండల అధ్యక్షుడిగా ఎల్.మధుబాబు, ఉపాధ్యక్షులుగా ఎం.రాంబాబు, బి.రామాంజినేయులు, ప్రధాన కార్యదర్శులుగా ఎం.శివప్రసాద్, ఎం.మురళి, ఆర్.కుమార్‌నాయక్‌ను నియమించారు.

• మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా సి.లక్ష్మీదేవి, ఉపాధ్యక్షులుగా లావణ్య, నాగేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శులుగా డి.రజని, కామాక్షమ్మ, వై.రాజేశ్వరి, కార్యదర్శులుగా పి.బాలక్క, ఎన్.రంగమ్మ, బి.లక్ష్మీదేవి, జి.రోజమ్మ, డి.సునీత నియమితులయ్యారు.

• మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా ఎస్.మస్తాన్‌వలి, ఉపాధ్యక్షులుగా డి.బాబయ్య, ఎస్.షెక్షావలి, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.ముస్తఫా, ఎస్.షెక్షావలి, ఎస్.మహబూబ్‌బీ, కార్యదర్శులుగా ఎస్.మహబూబ్‌బాషా, ఎస్.ఖాదర్‌బాషా, ఎస్.షానుబాను, ఎస్.షానీవలి, ఎస్.షాకీర్‌ను నియమించారు.

• పంచాయతీరాజ్ వింగ్ మండల అధ్యక్షుడిగా అలవాల సూర్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులుగా కె.పూలబాబు, వి.నారాయణస్వామి, జనరల్ కార్యదర్శులుగా డి.హాజీపీరా, పి.తిమ్మారెడ్డి, వై.మహాలింగ నియమితులయ్యారు.

• పబ్లిసిటీ వింగ్ మండల అధ్యక్షుడిగా పి.దేవేంద్ర, ఉపాధ్యక్షులుగా పి.సాయినాథ్‌రెడ్డి, కె.లక్ష్మీరంగస్వామిని నియమించారు.

• ఆర్టీఐ వింగ్ అధ్యక్షుడిగా ఎం.బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా రమేష్, చలపతి నియమితులయ్యారు.

• రైతు విభాగం మండల అధ్యక్షుడిగా పోతుల నాగరాజు, ఉపాధ్యక్షులుగా ఆకుల రామాంజనేయులు, తిరుపతి రంగస్వామిని నియమించారు.

• ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడిగా బి.ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా గద్దల రంగనాయకులు, తపిల వేణుగోపాల్, కార్యదర్శులుగా జి.ప్రభాకర్, బి.వెంకటేష్, ఎన్.గోవర్ధన్, వి.పెద్దన్న నియమితులయ్యారు.

• సోషల్ మీడియా వింగ్ మండల అధ్యక్షుడిగా జేపీ గాదిలింగ, ఉపాధ్యక్షులుగా కోనా అనూష్‌రెడ్డి, జే.చంద్రమోహన్, కార్యదర్శులుగా బి.సురేష్, డి.సాంబయ్య, అరవ రాము, రంగారెడ్డిని నియమించారు.

• ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా ఆర్.లాలునాయక్, ఉపాధ్యక్షులుగా ఎస్.రామాంజనేయులు, ఆర్.బాల చంద్రనాయక్, కార్యదర్శులుగా ఎం.యోగేశ్వర, ఎం.రాజశేఖర్, ఎం.బాలాజీనాయక్ నియమితులయ్యారు.

• విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడిగా పి.ముక్తానంద, ఉపాధ్యక్షులుగా జి.అంజి, ఎన్.వెంకటేష్, జనరల్ కార్యదర్శులుగా కె.మధుబాబు, జి.కిరణ్, వి.సుమన్‌ను నియమించారు.

• వాణిజ్య విభాగం మండల అధ్యక్షుడిగా కె.శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా పి.హనుమంతురెడ్డి, సి.సురేష్ నియమితులయ్యారు.

• వలంటీర్ల వింగ్ మండల అధ్యక్షుడిగా రఘునాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా గోవర్ధన్,ఓబుళరెడ్డిని నియమించారు.

• యువజన విభాగం మండల అధ్యక్షుడిగా ఆరేటి జయదీప్, ఉపాధ్యక్షులుగా జల్లి చంద్రమోహన్, బి.రంగనాయకులును నియమించారు.

• వైఎస్సార్‌టీయూసీ కమిటీ మండల అధ్యక్షుడిగా వి.వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా నారాయణరెడ్డి, ప్రతాప్, కార్యదర్శులుగా మురళి, కిరణ్, గోపియాదవ్, సుధాకర్ యాదవ్ నియమితులయ్యారు.

• అంగన్‌వాడీ వింగ్ మండల అధ్యక్షుడిగా డి.శేఖర్, వీవర్స్ వింగ్ అధ్యక్షుడిగా పి.రామదాసు, లీగల్ సెల్ అధ్యక్షుడిగా వెంకట మోహన్‌రెడ్డిని నియమించారు.

ఘనంగా రక్తదాతల దినోత్సవం



అనంతపురంలో పురస్కారం అందుకుంటున్న ఎస్ఆర్ఐటీ కళాశాల ప్రొఫెసర్ అరవింద్‌బాబు



గుత్తి గేట్స్ కాలేజీ డైరెక్టర్ వీకే వాణిని సన్మానిస్తున్న దృశ్యం

గుంతకల్లుటౌన్/గుత్తి: గుంతకల్లులోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి బ్లడ్‌బ్యాంక్‌లో రెడ్‌డ్రాప్ రక్తదాతల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాతలు, పలువురు వైద్యులు, సిబ్బంది రక్త దానం చేసి మానవత్వం చాటుకున్నారు. అనంతరం రక్తదాతలను ఆస్పత్రి వైద్యులు డాక్టర్ జయవర్ధన్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాసయాదవ్, డాక్టర్ ఆల్మస్, డాక్టర్ మల్లికార్జున, బ్లడ్‌బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రజ్ఞ పవిత్రలు ప్రశంసాపత్రాలతో అభినందించారు. కార్యక్రమంలో రెడ్ డ్రాప్ గౌరవ అధ్యక్షుడు ఇస్మాయిల్, వ్యవస్థాపక అధ్యక్షుడు రహిమాన్, పట్టణ అధ్యక్షుడు గులామ్ మహ్మద్, కార్యదర్శి షఫీ, లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్, ప్రాణదాత సేవాసమితి తిప్పన్న, చంద్రశేఖర్, గోపి, బ్లడ్‌బ్యాంక్ సత్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

• గుత్తిలోని పోలీసు స్టేషన్‌లో శనివారం జేవీవీ, రెడ్ ప్లస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం పోలీసులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 30 సార్లు కంటే ఎక్కువగా రక్తదానం చేసిన రెడ్ ప్లస్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్షావలి, మున్నా, పీరా, నజీర్‌ను సీఐ వెంకటేశ్వర్లు, జేవీవీ నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్, ఎస్ఐ ఆశాబేగం, హెడ్ కానిస్టేబుల్ రమేష్ నాయక్, కానిస్టేబుల్ భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఐటీకి 'రెడ్ క్రాస్' పురస్కారం

బుక్కరాయసముద్రం: మండలంలోని రోటరీపురంలో ఉన్న ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలకు రెడ్ క్రాస్ ప్రతినిధులు ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకుని రక్తదాత పురస్కారం అందచేశారు. పురస్కారాన్ని రెడ్‌క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ భారతి, ఆర్డీఓ కేశవ నాయుడు, రెడ్‌క్రాస్ వైస్ ప్రసిడెంట్ లక్ష్మన్ ప్రసాద్ చేతుల మీదుగా రెడ్‌క్రాస్ సొసైటీ కన్వీనర్, ఎస్ఆర్ఐటీ కళాశాల ప్రొఫెసర్ అరవింద్‌బాబుకు శనివారం అనంతపురంలో అందజేశారు.


గేట్స్ డైరెక్టర్‌కు సన్మానం

గుత్తి: అనంతపురంలోని ఓల్డ్ టౌన్‌లో ఉన్న రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో శనివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గుత్తి గేట్స్ ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్ వీకే వాణిని సన్మానించారు. వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు రక్తదాన శిబిరాలు నిర్వహించినందుకు గుర్తింపుగా వాణిని సత్కరించారు. అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడుతో పాటు పలువురు ఉన్నతాధికారులు పూలమాలలు, శాలువాతో సన్మానించి మెమొంటో అందజేశారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

గుత్తి రూరల్/యాడికి/గార్లదిన్నె: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని అధికారులు సూచించారు. ఈ నెల 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గుత్తి మండలంలోని కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో శనివారం యోగాంధ్రపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అలాగే యాడికి, గార్లదిన్నెలో యోగాంధ్రపై అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి



వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి నిరసన తెలుపుతున్న మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు

గుంతకల్లుటౌన్: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చకపోతే ఈ నెల 22 అర్ధరాత్రి నుంచి సమ్మెబాట పట్టనున్నట్లు మున్సిపల్ కార్మిక జేఏసీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు టీజీ సురేష్, ఎం.మల్లేష్ హెచ్చరించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ శనివారం మండీబజార్ మున్సిపల్ ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర ధరల కారణంగా ప్రభుత్వం చెల్లిస్తున్న అరకొర వేతనాలతో బతుకు బండిని నెట్టుకురావడమే కష్టతరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజినీరింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు నెలకు రూ.29,200 ప్రకారం వేతనాలు చెల్లించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇంజినీరింగ్ అనుబంధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనమివ్వాలని, లేని పక్షంలో సమ్మె చేపడుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మిక జేఏసీ సహాయ కార్యదర్శి సురేంద్ర, ఉపాధ్యక్షుడు మస్తాన్, సుంకన్న, హనుమంతు, సూర్యవర్ధన్‌రెడ్డి, మాణిక్యం, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఘనంగా రమేష్‌రెడ్డి జన్మదినం



జన్మదిన వేడుకలు చేసుకుంటున్న రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్: తాడిపత్రి పట్టణంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కొనుదల రమేష్‌రెడ్డి జన్మదినం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో విరివిగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వృద్ధులకు, మహిళలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. అలాగే అనాథలు, విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అలాగే రమేష్‌రెడ్డి స్వగృహంలో నిర్వహించిన వేడుకలకు పలువురు పట్టణ ప్రముఖులు హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కొవ్వొత్తుల ర్యాలీ

యాడికి: అహమ్మదాబాద్ విమాన దుర్ఘటనలో మృతిచెందిన 240 మంది ఆత్మలకు శాంతి చేకూరాలని యాడికి మండల అమ్మవారి శాల వద్ద ఆర్యవైశ్య సంఘం యువకులు రెండు నిమిషాలు మౌనం పాటించి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు శేఖర్, ఆదిత్య పవన్, విశ్వనాథ్, గాధం శెట్టి బలరామయ్య, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తే కఠిన చర్యలు: సీఐ

శింగనమల: పెన్నానదిలో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కౌలుట్లయ్య హెచ్చరించారు. శనివారం నిదనవాడ సమీపంలోని పెన్నానదిలో అక్రమంగా పెద్దవడుగూరు మండలానికి చెందిన టీడీపీ నాయకులు ఇసుక తరలించిన ప్రాంతాన్ని ఎస్ఐ విజయ్‌కుమార్, నిదనవాడ రైతులతో కలిసి సీఐ పరిశీలించారు. ఇసుక తవ్వడానికి అనుమతులు లేకున్నా, దౌర్జన్యంగా ఇసుకను తరలిస్తున్నారని రైతులు వాపోయారు. ఇసుక తరలిస్తే భూగర్భజలం తగ్గిపోయి, తీవ్రంగా నష్టపోతామన్నారు. ఇసుక తరలించుకుండా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతు ప్రతినిధి ఎస్‌పీ నారాయణరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గుత్తి: పట్టణ శివారులోని తాడిపత్రి రోడ్డులో శనివారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుని మధు, శ్రీధర్ గాయపడ్డారు. మామిళ్లపల్లికి చెందిన ఇద్దరూ బైక్‌లో గుత్తికి వస్తుండగా.. అడ్డు వచ్చిన కుక్కను తప్పించబోయి బైక్ బోల్తా పడింది. ప్రమాదంలో గాయపడిన ఇద్దరినీ స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

భాష్యం విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

గుంతకల్లు/గుంతకల్లు టౌన్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ స్కూల్‌లోనే పుస్తకాల వ్యాపారాన్ని కొనసాగిస్తున్న భాష్యం విద్యాసంస్థలపై చర్యలు చేపట్టాలని వైఎస్సార్‌ఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీయాదవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్‌నాయక్ డిమాండ్ చేశారు. భాష్యంలో ఫీజుల దోపిడీని నిరసిస్తూ శనివారం స్కూల్ ఎదుట వైఎస్సార్, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు ధర్నా నిర్వహించారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న విద్యాశాఖ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల నాయకులు అక్షయ్, వాల్మీకి సాయి, పవన్, మణికంఠ, శ్యామ్‌సుందర్, లోకేష్, అబ్దుల్, అశోక్, స్రవంత్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

బుక్కరాయసముద్రం: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీకేఎస్ పీహెచ్‌సీ డాక్టర్ తెహరున్నీసా సూచించారు. శనివారం మండల కేంద్రంలో డెంగీ, మలేరియా మాసోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. సీహెచ్ఓ మోహన్ రావు, చెన్నమ్మ, సెక్రటరీ శ్రీనివాసులు, ధనుంజయ, శివానంద, యామిని, మణి, అంజినమ్మ, రమాదేవి, నాగేంద్రమ్మ, వాణి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇంట్లో చోరీ

గుంతకల్లుటౌన్: పట్టణంలోని హనుమేష్‌నగర్‌లో నివాసముంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి కె.నారాయణస్వామి ఇంట్లో చోరీ జరిగింది. ఇంటికి వేసిన తాళాలను బద్దలు గొట్టి ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు బెడ్‌రూమ్‌లోని బీరువాల్లో భద్రపరిచిన తులం బంగారు నగలు ఎత్తుకెళ్లారు. ఈ నెల 6న నారాయణస్వామి తన కుటుంబసభ్యులతో కలిసి గుత్తిలో ఉన్న కుమార్తె ఇంటికి వెళ్లారు. శనివారం ఉదయం ఇంటి తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించిన స్థానికులు నారాయణస్వామికి ఫోన్ చేసి చెప్పడంతో హుటాహుటిన వచ్చి చూడగా దొంగతనం జరిగినట్లు నిర్ధారించుకుని పోలీసులకు సమాచారమందించారు. బాధితుడి ఫిర్యాదు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ ఎస్ఐ కొండయ్య తెలిపారు.

ఏఓ బాధ్యతల స్వీకరణ

పామిడి: పామిడి మండల వ్యవసాయాధికారిగా విజయ్‌కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ వ్యవసాయాధికారిణిగా పనిచేస్తున్న లీనా వసుంధర బదిలీపై గుంతకల్లుకు వెళ్లారు. ఆమె స్థానంలో గుంతకల్లు నుంచి విజయ్‌కుమార్ ఇక్కడకు బదిలీపై వచ్చారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

తాడిపత్రి టౌన్: పట్టణంలోని చిన్న బజారులో ఉన్న నీటి ట్యాంకు సమీపంలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు తాడిపత్రి సీఐ సాయిప్రసాద్‌రెడ్డి తెలిపారు. వారి నుంచి రూ.51,750 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఎడ్యుకేషన్ హబ్‌గా తాడిపత్రి

• పట్టణంలో రెండు అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలు • ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు
• సిమెంట్ సైన్స్ డిగ్రీ అందిస్తూ దేశంలోనే ప్రత్యేకత • నాణ్యమైన విద్యకు ప్రామాణికం

తాడిపత్రిటౌన్: కేజీ నుంచి పీజీ వరకు అన్ని స్థాయిల్లో విద్యనందిస్తూ జిల్లాలో తాడిపత్రి పట్టణం ప్రత్యేకత చుటుకుంటోంది. పట్టణానికి తలమానికంగా నిలుస్తున్న రెండు అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలతో పాటు దేశంలోనే మరోచోట లేని సిమెంట్ సైన్స్ డిగ్రీ అందజేస్తూ తాడిపత్రి ఎడ్యుకేషన్ హబ్‌గా నిలుస్తోందంటే అతిశయోక్తి కాదు. ప్రతి ఏడాది కొత్త కొత్త స్కూల్‌లు, కళాశాలలు ప్రారంభమవుతూ కొత్త తరహా విద్యా విధానానికి నాంది పలుకుతున్నాయి. సాధారణంగా కార్పొరేట్ స్థాయి విద్య కోసం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద పెద్ద నగరాల వైపు చూస్తుంటారు. అయితే అదే స్థాయిలో కార్పొరేట్ విద్య స్థానికంగా ఉన్న పలు ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల్లో అందిస్తుండటంతో విద్యార్థులు స్థానికంగానే చదువుకునేందుకు ఇష్టపడుతున్నారు. గడిచిన ఏడాది ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి ఔరా అనిపించుకున్నారు ఇక్కడి విద్యార్థులు. గత మూడేళ్లుగా ఇంటర్ సీఈసీ గ్రూప్‌లో రాష్ట్రంలో ప్రథమస్థానం ర్యాంకులు తాడిపత్రి పట్టణ విద్యార్థులు కైవసం చేసుకుంటున్నారు. ఏటా కేజీ నుంచి పీజీ వరకూ పట్టణంలో దాదాపు 25 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఎల్‌కేజీ నుంచి 10 వతరగతి వరకు 100కుపైగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలున్నాయంటే పట్టణం నాణ్యమైన విద్యకు ప్రామాణికంగా నిలుస్తోందని చెప్పవచ్చు. పట్టణంలో విద్యను అభ్యసించడానికి జిల్లా నలుమూలల నుంచే కాక ఇతర జిల్లాల విద్యార్థులుసైతం ఆసక్తి చూపుతున్నారు. పట్టణానికి చెందిన కొందరు విద్యావేత్తలు జిల్లా కేంద్రంతో పాటు గుంతకల్లు పట్టణంలో డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలు నిర్వహిస్తుండగా అదే స్థాయిలో ప్రైవేట్ రంగ సంస్థలు కూడా వీటిని నిర్వహిస్తున్నాయి. యాడికి మండలంలోని పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీలో సిమెంట్ సైన్స్‌లో డిగ్రీ అందజేస్తూ దేశంలోనే తాడిపత్రి నియోజకవర్గం విద్యారంగంలో ప్రత్యేక స్థానంలో నిలిచింది.

నీట్‌లో విద్యార్థిని ప్రతిభ



అనీషాబేగం

తాడిపత్రిటౌన్: తాడిపత్రి పట్టణానికి చెందిన అనీషా బేగం నీట్ ఆలిండియా ర్యాంకు సాధించి ప్రశంసలు అందుకుంది. ఆల్ ఇండియా పరిధిలో 49,828 ర్యాంకు సాధించడంతో విద్యార్థిని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అమె కర్నూలులోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ పూర్తి చేసింది. అనీషా బేగం తండ్రి బాబాసాహెబ్ తాడిపత్రి పట్టణంలోని చేనేతకాలనీ ఉన్న సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

హాస్టల్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

పామిడి: స్థానిక ఎద్దులపల్లి రోడ్డులోని ప్రభుత్వ హాస్టల్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ విద్యార్థుల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వార్డెన్ ఆదినారాయణ శనివారం తెలిపారు. 3వ తరగతి నుంచి ఇంటర్ చదివే మండలంలోని పేద విద్యార్థులు అర్హులన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.